తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్ర ప్రదేశ్



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి : 04 సంచిక : 165 విజయవాడ సంపాదకులు బి.అనిల్ కుమార్ 15-నవంబర్ 2024 పేజీలు : 16 వెల రూ.6/




## అది జగన్ విధ్వంసానికి పరాకాష్ట:

**- విష్ణుకుమార్ రాజు**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడో రోజు గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతోంద్అవవ . ఈ సందర్భంగా విశాఖలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌పై అసెంబ్లీలో వాడి వేడిగా చర్చ జరిగింది. 2లో




## గుంతకల్లు మీదుగా శబరిమలకు ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు(అనంతపురం): ప్రయాణికుల రద్దీ నియంత్రణకు శబరిమలకు గుంతకల్లు డివిజన్ మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. కాచిగూడ-కొట్టాయం-కాచిగూడ (వయా గుత్తి) ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. 2లో

### రఘురామ నైజం ఇదే..

# సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు




అమరావతి: పారిశ్రామిక వేత్తగా, రాజకీయ వేత్తగా ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణమరాజు గుర్తింపు తెచ్చుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీశాసన సభ ఉప సభాపతి పదవికి రఘురామను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఇవాళ(గురువారం) ఆయన బాధ్యతలు స్వీకరించారు. సభలో డిప్యూటీ సీఎం ప్రకటన సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రఘురామపై సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2లో



### వైసీపీ సభ్యులపై

## మంత్రి నారా లోకేశ్ ఫైర్

అమరావతి, నవంబర్ 14: శాసన మండలిలో గురువారం వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా పారిపోయారంటూ మంత్రి డోలా ఎద్దేవా చేశారు. మంత్రి డోలా వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014 19 మధ్య నాటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పారిపోలేదా? అంటూ టీడీపీ సభ్యులను వైసీపీ సభ్యులు నిలదీశారు. 2లో

### విజయనగరం ఎమ్మెల్సీ

## ఉప ఎన్నిక నోటిఫికేషన్ రద్దు

విజయనగరం: స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది.. ఎమ్మెల్సీగా ఉన్న రఘురాజు పై మండలి ఛైర్మన్ మోషన్ రాజు చేసిన అనర్హత వేటును హైకోర్టును రద్దు చేసింది. తనపై వేసిన అనర్హతను క్వొవేయాలంటూ గతంలోనే హైకోర్టును ఆశ్రయించారు ఇందుకూరి రఘురాజు. దీనిపై నేడు తుదివిచారణ జరిగింది. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం మండలి ఛైర్మన్ తీసుకున్ననిర్ణయం చెల్లదంటూ తీర్పుఇచ్చింది.. దీంతో ఆయన 2027 నవంబర్ 31 వరకు ఎమ్మెల్సీ గా కొనసాగనున్నారు. 2లో



# జో బైడెన్‌తో డొనాల్డ్ ట్రంప్ భేటీ..



హైదరాబాద్: ఈ నెల 5 జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో తదుపరి అమెరికా అధ్యక్షుడిగా వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ప్రస్తుత ప్రెసిడెంట్ జో బైడెన్‌తో బుధవారం డొనాల్డ్ ట్రంప్ భేటీ అయ్యారు. వైట్‌హౌస్‌లోని అధ్యక్షుడి కార్యాలయం ఓవల్ ఆఫీసులో అధ్యక్షుడు, కాబోయే అధ్యక్షుడు ఇద్దరు కలిసి మాట్లాడుకున్నారు. ట్రంప్‌తో కరచాలనం చేసిన బైడెన్ ఎన్నికల్లో విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఇక అధికార మార్పిడి ప్రక్రియ సాఫీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఈ సందర్భంగా బైడెన్ ట్రంప్‌తో చర్చించినట్లు తెలిసింది.



## ఈ పట్టణాలలో గాలి అత్యంత క్లీన్?... హైదరాబాద్?, విజయవాడ ఏక్యూఐ తెలుసా?

- ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత కలుషిత గాలి ఉన్న నగరంగా న్యూఢిల్లీ
- దేశంలోని మరికొన్ని నగరాల్లోనూ అదే తరహా పరిస్థితి
- కొన్ని పట్టణాలు మాత్రం అత్యంత పరిశుభ్రమైన గాలి ఉన్నవిగా గుర్తింపు

గాలి ఎంత పరిశుభ్రంగా ఉంటే... మన ఊపిరితిత్తుల ఆరోగ్యం కూడా అంత బాగుంటుంది. కలుషిత గాలి వల్ల ఎన్నో అనారోగ్యాలు వస్తాయి. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత కలుషిత నగరంగా దేశ రాజధాని ఢిల్లీ నిలిచింది. ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) ఏకంగా 400 పాయింట్లు దాటిపోయింది. కొంత దూరంలోని భవనాలు, ప్రాంతాలు కూడా కనిపించనంతగా వాయు కాలుష్యం పెరిగిపోయింది. 2లో

## వైసీపీకి భారీ షాక్.. టీడీపీలో చేరిన మాజీ సలహాదారు..

తూర్పు గోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ప్రముఖ పారిశ్రామికవేత్త, వైసీపీ మాజీ సలహాదారు ఎస్. రాజీవ్ కృష్ణ టీడీపీలో చేరారు. రాజీవ్ కృష్ణతో పాటు పలువురు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు సైతం తెలుగుదేశం పార్టీ గూటికి చేరారు. మంత్రి నారా లోకేష్ వారిని పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 2లో

# రఘురామ నైజం ఇదే.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**అమరావతి:**

పారిశ్రామిక వేత్తగా, రాజకీయ వేత్తగా ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణమరాజు గుర్తింపు తెచ్చుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీశాసన సభ ఉప సభాపతి పదవికి రఘురామను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఇవాళ(గురువారం) ఆయన బాధ్యతలు స్వీకరించారు. సభలో డిప్యూటీ సీఎం ప్రకటన సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రఘురామపై సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**రఘురామకు కల్మషం ఉండదు...**

"విశాఖపట్నంలో గల ఆంధ్రాయూనివర్సిటీలో డిస్టెన్షన్‌లో రఘురామ పాస్ అయ్యారు. ఎడిబుల్ ఆయిల్‌లో కూడా ఆయన వ్యాపారం చేశారు. సిరీస్ రాజు, జీఎస్ రాజు 1958 నుంచి 68 వరకూ డిప్యూటీ చైర్మన్‌గా పనిచేశారు. అప్పట్లో సిరీస్ ఫార్మాను ఆయన స్థాపించారు. డిప్యూటీ స్పీకర్ 2019లో నరసాపూర్ ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఏదైనా ఫ్రాంక్‌గా రఘురామ మాట్లాడుతారు. కల్మషం ఉండదు ముందు, వెనుక చూడకుండా మాట్లాడుతారు. ఎక్కడైనా తప్పులు ఉన్నప్పుడు కుండబద్దలు కొట్టినట్టు చెబుతారు. అదే రఘరామకు ఇబ్బందులు తెచ్చింది. జగన్ ప్రభుత్వం ఏపీలో టెర్రరిజన్ని స్పాన్సర్ చేసింది. అధినేత నిర్ణయాలతో విభేదించినప్పుడు కావాలంటే పార్టీకి దూరంగా ఉంటారు. అయితే రఘురామపై జగన్ ఏవిధంగా కుట్రపన్నారో చూశాం.ముందు బెదిరించారు తర్వాత బయపెట్టారు. ఏకపక్షంగా తన సొంత ఎంపీపై లేని రాజద్రోహం కేసును నమోదు చేసి 2021మే 14న ఆయన పుట్టిన రోజున అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందాలని అరెస్టు చేశారు. ఒక ఎంపీని పోలీసు కస్టడీలో టార్చర్ చేయడం సీఐలు, ఐపీఎస్ అధికారులు దీనిలో పాల్గొనడం ఇదే దేశంలో మొదటిది, ఆఖరు సంఘటన కావాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**రఘురామపై విపరీతంగా దాడి చేశారు**

"2021మే 14వ తేదీన సుమోటోగా కేసు పెట్టారు. ప్రభుత్వాన్ని కూలదోయడంలో రాజద్రోహం కేసు టీవీ 5, ఏబీఎన్‌తో కలిసి కుట్రచేశారు అన్నారు. 9 గంటలకు ఫిర్యాదు ఇచ్చి 10 గంటలకు ఎఫ్ఐఆర్ చేసి 2 గంటలకు హైదరాబాద్ వచ్చి రఘురామను అరెస్టు చేశారు. శుక్రవారం ఎక్కడికక్కడ కూల్చివేతలు, అరెస్టు చేస్తారు. గుంటూరు సీఐడీ ఆఫీసులో అయిదుగురు ముసుగులో వచ్చి రఘురామపై విపరీతంగా దాడి చేశారు. కాళ్లు కట్టి లాఠీలు, రబ్బర్ బెల్ట్‌తో ఐదుసార్లు అరికాళ్లపై ఐదెంటిపై చేయలేని విధంగా కొట్టారు. అప్పటికే ఆయనకు హర్ట్ సర్జరీ అయ్యింది. అలాంటిది మంచంపై ఆయన గుండెలపై ఎక్కి హింసించారు. మంచం కోళ్లకు ఉండే కాళ్లు కూడా విరిగిపోయాయి. మామూలుగా సీఆర్పీఎఫ్ సెక్యూరిటీ కూడా లేకుండా పంపించేశారు. రచ్చబండ పెట్టి ముఖ్యమంత్రి బెయిల్ రద్దు చేయమంటావా అన్నారు.సర్కిల్ ఇన్‌స్పెపెక్టర్, హెడ్ కానిస్టేబుల్ ను బయటకు పంపి ముసుగు వేసుకొని వచ్చారు. సాయంత్రం వరకూ కోర్టులో పెట్టకుండా డిలే చేశారు. ఆరోజు సాయంత్రం 5 గంటలకు గుంటూరు కోర్టులోకి తెచ్చారు. కస్టడీలో కొట్టిన విషయం కోర్టులో చెబితే ఈ రాత్రికి మళ్లీ కస్టడీకి వస్తావు చంపేస్తామని రఘురామను బెదిరించారు. మేజిస్ట్రేట్ వద్దకు వచ్చాక ధైర్యం చేసి కాళ్లు చూపించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు పంపి రిపోర్టులు ఇవ్వాలని అడిగారు" అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

**రిపోర్టు తారుమారు చేసి జైలుకు పంపించారు..**

"ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లి ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లకుండా రిపోర్టును తారుమారు చేసి రఘురామను




జైలుకు పంపారు. ఇదే సమయంలో హైకోర్టులో కూడా కేసు జరుగుతోంది. మధ్యాహ్నం 12 గంటలకు కోర్టు సమావేశం అయ్యింది. రిపోర్టు అడిగితే సాయంత్రం 6 గంటలకు ఇచ్చారు. రఘురామ కృష్ణం రాజును తీసుకురాలేమని మొరాయించారు. సుప్రీంకోర్టు వేకెషన్ బెంచ్‌లో కేస్ వేశారు. హైదరాబాద్‌లో మిలటరీ ఆస్పత్రికి రిఫర్ చేశారు. అప్పుడు కూడా మొరాయించారు. ఆయన్ను తరలించకపోతే తెలంగాణ ఛీఫ్ జస్టిస్ నియమించే న్యాయాధికారి సమక్షంలో పరీక్షలు నిర్వహించి రిపోర్టు ఇవ్వాలన్నారు. మిలటరీ ఆస్పత్రిలో కూడా మభ్యపెట్టే పరిస్థితి చేశారు. సభ్యతగా ఉండదని ఆ వ్యక్తి పేరు చెప్పడం లేదు. ఆ వ్యక్తిని పవిత్ర దేవాలయంలో ఉంచి లాభీలు చేయించారు. మూడురోజులు పాటు ట్రీట్మెంట్ ఇచ్చాక సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చింది. ఇక్కడితో కక్ష ఆగలేదు. నర్సాపూర్ లోక్‌సభ పరిధిలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఆవిష్కరించారు. విగ్రహవిష్కరణకు వెళ్లాలనుకుంటే వెళ్లనీయలేదు. తాను వెళ్తే అవసరమైతే పిడుగురాళ్ల సత్తెనపల్లిలో భోగీని తగలబెట్టేయాలని చూశారు. నియోజకవర్గానికి రానీయకపోతే చివరకు రచ్చబండ పెట్టి ప్రజలకు జరిగిన విషయం జరిగినట్టు చెప్పి వారి ఆదరణ పొందారు" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## విజయనగరం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నోటిఫికేషన్ రద్దు

విజయనగరం: స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది.. ఎమ్మెల్సీగా ఉన్న రఘురాజు పై మండలి చైర్మన్ మోషన్ రాజు వేసిన అనర్హత వేటును హైకోర్టును రద్దు చేసింది. తనపై వేసిన అనర్హతను కొట్టివేయాలంటూ గతంలోనే హైకోర్టును ఆశ్రయించారు ఇందుకూరి రఘురాజు. దీనిపై నేడు తుదివిచారణ జరిగింది. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం మండలి ఛైర్మన్ తీసుకున్ననిర్ణయం చెల్లదంటూ తీర్పుఇచ్చింది.. దీంతో ఆయన 2027 నవంబర్ 31 వరకు ఎమ్మెల్సీ గా కొనసాగనున్నారు.ఇది ఇలా ఉంటే అనర్హత వేటును పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం ఇప్పటికే ఈ స్థానం ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేసింది. నామినేషన్ ల ప్రక్రియ ప్రారంభ కానున్నతరుణంలో హైకోర్టు తీర్పురావడంతో ఉప ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. ఈ మేరకు ఇప్పటికే విడుదల చేసిన ఉప ఎన్నిక నోటిఫికేషన్ ను రద్దు చేసింది.. రఘురాజు 2027 నవంబర్ 31 వరకు ఎమ్మెల్సీ గా కొనసాగనున్నట్లు ఎన్నికల సంఘ ప్రకటించింది..

## ఈ పట్టణాలలో గాలి అత్యంత క్లీన్?... హైదరాబాద్?, విజయవాడ ఏక్యూఐ తెలుసా?

ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత కలుషిత గాలి ఉన్న నగరంగా న్యూఢిల్లీ

దేశంలోని మరికొన్ని నగరాల్లోనూ అదే తరహా పరిస్థితి

కొన్ని పట్టణాలు మాత్రం అత్యంత పరిశుభ్రమైన గాలి ఉన్నవిగా గుర్తింపు

గాలి ఎంత పరిశుభ్రంగా ఉంటే... మన ఊపిరితిత్తుల ఆరోగ్యం కూడా అంత బాగుంటుంది. కలుషిత గాలి వల్ల ఎన్నో అనారోగ్యాలు వస్తాయి. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత కలుషిత నగరంగా దేశ రాజధాని ఢిల్లీ నిలిచింది. ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) ఏకంగా 400 పాయింట్లు దాటిపోయింది. కొంత దూరంలోని భవనాలు, ప్రాంతాలు కూడా కనిపించనంతగా వాయు కాలుష్యం పెరిగిపోయింది. దేశంలోని మరికొన్ని నగరాలు, పట్టణాల్లోనూ ఇలాగే గాలి కాలుష్యం పెరిగిపోయింది. ఇదే సమయంలో దేశంలోని కొన్ని పట్టణాలు కాలుష్యం లేని పరిశుభ్రమైన గాలితో ఆకట్టుకుంటున్నాయి. 'ఐక్యూఎయిర్' సంస్థ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఆ పట్టణాల వివరాలివిగో..దేశంలో అత్యంత పరిశుభ్రమైన గాలి ఉన్న పట్టణ ప్రాంతం తమిళనాడులోని పల్లలైపెరూర్... ఇక్కడ గాలి ఏక్యూఐ 20 పాయింట్లు మాత్రమే.

ఒడిశాలోని బాలాసోర్ ఏక్యూఐ 23... మిజోరం రాష్ట్ర రాజధాని ఐజ్వాల్ ఏక్యూఐ 25 మాత్రమే.కేరళలోని కొల్లాం 25 ఏక్యూఐతో... గోవా రాజధాని వాస్కోడగామా 28 ఏక్యూఐతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.తమిళనాడులోని నాగర్ కోయిల్ 29 ఏక్యూఐ మాత్రమే. ఇది కాస్త అభివృద్ధి చెందిన పట్టణం. అయినా గాలి పరిశుభ్రంగా ఉండటం గమనార్హం.

కేరళ రాజధాని తిరువనంతపురం ఏక్యూఐ 29. దక్షిణాది రాష్ట్రాల రాజధాని నగరాల్లో అత్యంత తక్కువ ఏక్యూఐతో, పరిశుభ్రమైన గాలి ఉన్న నగరంగా తిరువనంతపురం నిలిచింది.కర్ణాటక రాజధాని బెంగళూరులోనూ గాలి నాణ్యత 45 నుంచి 70 ఏక్యూఐ వరకు ఉంటుంది.తెలంగాణలోని హైదరాబాద్ నగరం ఏక్యూఐ 110. నగరంలో ప్రాంతాన్ని బట్టి 85 నుంచి 130 ఏక్యూఐ వరకు గాలి నాణ్యత ఉంటుంది.ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం ఏక్యూఐ 90 వద్ద... విజయవాడ ఏక్యూఐ 60 పాయింట్ల వద్ద ఉన్నాయి.

## వైసీపీకి భారీ షాక్.. టీడీపీలో చేరిన మాజీ సలహాదారు..

తూర్పు గోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ప్రముఖ పారిశ్రామికవేత్త, వైసీపీ మాజీ సలహాదారు ఎస్. రాజీవ్ కృష్ణ టీడీపీలో చేరారు. రాజీవ్ కృష్ణతో పాటు పలువురు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు సైతం తెలుగుదేశం పార్టీ గూటికి చేరారు. మంత్రి నారా లోకేష్ వారిని పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**కింగ్ మేకర్‌గా..**

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఒకప్పుడు టీడీపీలో కింగ్ మేకర్‌గా వ్యవహరించారు ప్రముఖ పారిశ్రామికవేత్త పెండ్యాల కృష్ణబాబు అల్లుడు రాజీవ్‌కృష్ణ. పెద్ద పారిశ్రామికవేత్త అయినప్పటికీ సామాన్య కార్యకర్తలతో కూడా కలసిమెలసి ఉండే స్వభావం ఆయనది. 2012లో వైసీపీలో చేరారు. 2014లో నిడదవోలు నియోజకవర్గం నుంచి పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.

**టీడీపీకి బలం..**

తర్వాత 12ఏళ్లుగా కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో పార్టీకి వెన్ను దన్నుగా నిలబడ్డారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ సలహాదారుగా, అధికార ప్రతినిధిగా కూడా వ్యవహరించారు. పార్టీ శ్రేణులు, ద్వితీయ స్థాయి నేతల ఒత్తిడితో రాజీవ్‌కృష్ణ టీడీపీలో చేరడానికి నిర్ణయం తీసుకున్నారు. రాజకీయంగా పట్టున్న రాజీవ్‌కృష్ణ చేరికతో టీడీపీకి బలం మరింత పెరిగినట్టేనని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

# అది జగన్ విధ్వంసానికి పరాకాష్ట: విష్ణుకుమార్ రాజు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడో రోజు గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతోంద్అవవ ఈ సందర్భంగా విశాఖలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌పై అసెంబ్లీలో వాడి వేడిగా చర్చ జరిగింది. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ.. రుషికొండపై నిర్మాణాలకు రూ. 409 కోట్లు కేటాయించారని, ఈ నిర్మాణాలు జగన్ విధ్వంసానికి పరాకాష్ట అని అన్నారు. అక్కడకు ఎవరిని వెళ్లనీవ్వకుండా అడ్డుకున్నారని, మేము ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తు చేస్తే అతి కష్టం మీద నెల తరువాత సమాధానం వచ్చిందన్నారు.రుషికొండ రిసార్ట్స్‌ను జగన్ కావాలనే డిస్ట్రక్షన్ ప్రారంభించారని, రిసార్ట్‌లను కూల్చేసి ఏమి కడుతున్నారో కూడా ఎవరికీ చెప్పలేదని విష్ణుకుమార్ రాజు ఆరోపించారు. ఒక నియంత పాలనలో అధికారులు వ్యవహరించిన తీరుపై కూడా అభ్యంతరాలు ఉన్నాయన్నారు. 1 లక్ష 40 వేల చదరపు అడుగులు నిర్మాణాలు చేసారని, దీనికి మాత్రం 451 కోట్లు రూపాయలు నిధులు శాంక్షన్ చేసారన్నారు. చదరపు అడుగు నిర్మాణానికి 28 వేల 096 రూపాయలు ఖర్చు అయిందని, ఇంత ఖర్చు పెట్టీ పేదలకు, పెద్దలకు పోరాటం అని పేర్కొంటూ జగన్ బిల్డ్ అప్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. రూ. 409 కోట్ల వ్యయం చేస్తే 22 వేల 743 మందికి పేదలకు ఇల్లు కట్టవచ్చునని అన్నారు. నిర్మాణాలకు ఖర్చు చదరపు అడుగు 24 వేల రూపాయలకు నిర్మించారని, ఫర్నిచర్ ఖరీదు రూ. 22 కోట్లు వ్యయం చేశారన్నారు. ముందు టూరిజం రిసార్ట్ అని చెప్పి ఆ తరువాత జీవో ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రికి క్యాంప్ ఆఫీస్‌ను వెతికేందుకు ఒక కమిటీ వేసి రుషికొండ ప్యాలెస్‌ను సిఎంకు కేటాయించాలని కమిటీ సిఫార్సు చేసిందని, బాత్ రూంలో కమ్ ఔట్ ఖరీదు రూ. 16 లక్షలు అంట అని విష్ణుకుమార్ రాజు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఆయన కమ్ ఔట్‌కు రూ.11 లక్షలు ఖర్చు అయిందని, ఈ కమ్ ఔట్‌లో స్పెషాలిటీ ఏమిటి అని అడిగితే ఆటో వాషింగ్ అని చెప్పారని, నాప్‌కిన్ వాడాల్సిన అవసరం లేదు అని చెప్పారని విష్ణుకుమార్ రాజు అన్నారు. స్నానం చేసేటప్పుడు 3 వే మిక్సింగ్ షవర్ ఖరీదు 4 లక్షల 3 వేల రూపాయలని, మెయిన్ డోర్ ఖరీదు రూ. 24 లక్షలు, డోర్‌కు ఉండే గ్రిల్ రూ. 12 లక్షలు, మార్బుల్ ఫ్లోరింగ్ చదరపు మీటరు రూ.37 వేల 706. కళింగ బ్లాక్‌లో మెయిన్ డోర్, గ్రిల్ కలిపి రూ.57 లక్షలు, వియత్నాం మార్బుల్ ఫ్లోరింగ్ చదరపు మీటరుకు తెల్ల మార్బుల్ రూ.79 వేలు ఖర్చు చేశారని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.ఈ క్రమంలో రేపు (శుక్రవారం) జీరో అవర్‌ను రద్దు చేసి దీనిపై చర్చ పెడదామని స్పీకర్ అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు మాట్లాడుతూ... ఈ రోజు తాను కూడా మాట్లాడుతానని... తనకు రేపు అవకాశం ఉండదని ఆయన అన్నారు. రేపు మళ్లీ జీరో అవర్ ఉండదు కదా అన్న రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యలకు స్పీకర్ అంగీకరించారు. మళ్లీ విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ ఏమి చేయనిదానికి చంద్రబాబును 53 రోజులు జైలులో పెట్టారని, తెలుగు వాళ్ళు ప్రపంచ వ్యాప్తంగా బాధపడ్డారని అన్నారు. మరి ఇంత దుర్వినియోగం చేసిన జగన్ జీవిత కాలం జైలులో ఉంచాలి కదా అని విష్ణు కుమార్ రాజు అన్నారు. అధికార దుర్వినియోగంపై ప్రజలు తగిన బుద్ధి చెప్పారని దీనిపై వెంటనే చర్చ చేపట్టి జగన్‌ను జైల్లో పెట్టాలని విష్ణు కుమార్ రాజు అన్నారు.రఘురామ కృష్ణం రాజు మాట్లాడుతూ..రుషికొండపై తాను హైకోర్టుకు వెళ్లానని.. తనపై సుప్రీం కోర్టుకు కూడా అబద్ధం చెప్పారని



రఘురామ కృష్ణం రాజు అన్నారు. సిఎం నివాసం కోసం అని చెబితే అది అబద్ధం అని కోర్టుకు చెప్పారన్నారు. అప్పటి వరకు టూరిజం ప్రాజెక్టు అని చెప్పి ఆ తరువాత సిఎంకు నివాసం అని చెప్పారన్నారు. అధికారుల కమిటీ వెళ్తుంటే వాళ్లకు రుషికొండ నివాసం కనిపించిందట..వెంటనే వాళ్ళు రుషికొండ సిఎం నివాసానికి పనికొస్తుందని చెప్పారన్నారు. రూ. 400 కోట్లు పెట్టీ జగన్ రాజకీయ సమాధి కట్టుకున్నారని, మనం నెగెటివ్‌లో కూడా పాజిటివ్ వెతుక్కోవాలన్నారు.

ఈ ప్యాలెస్ కట్టడం వలనే జగన్ పతనం ప్రారంభమైందన్నారు. ఈ కట్టడాన్ని మంచి భవనంగా తీర్చి దిద్దాలన్నారు. అందరి మనోభావాలను తెలుసుకున్న తరువాత దీనిపై సోమవారం ప్రత్యేక చర్చ చేపట్టాలని నిర్ణయం తీసుకుందామని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. దీంతో రుషికొండపై చర్చ ముగిసింది.

## స్పేసెస్ డిగ్రీ కళాశాలలో మూడు రోజుల సాంప్రదాయ పిండి వంటల తయారీపై శిక్షణ సదస్సు



**అక్షరవిజేత,పాయకరావుపేట.**

స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో నవంబర్ 12 నుండి 14 వరకూ మూడు రోజుల పాటు సాంప్రదాయ పిండి వంటల తయారీపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తరతరాలుగా వస్తున్న సాంప్రదాయ పిండి వంటలు అయిన పెరుమాళ్ళపురం పాకం గారెలు, కాకినాడ గొట్టం కాజా, ఆత్రేయపురం పూతరేకులు, మాడుగుల హల్వా, బందరు లడ్డు, బందరు హల్వా వంటి పిండి వంటల తయారీలో శిక్షణా తరగతులు విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నైపుణ్యాలు పెంచడం ద్వారా వాళ్ళని వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దడంపై దృష్టిసారించి, వాటి తయారీలో నైపుణ్యాలను విద్యార్థులకు తెలియజెప్పడమే కాకుండా సాంప్రదాయ రుచుల విలువలు, వాటితయారీపై ఈ తరం వారికి అవగాహన కల్పించడం ఈ శిక్షణ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యమని విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పిండి వంటల తయారీలో నిష్ణాతులచే శిక్షణా తరగతులకు విచ్చేసిన 20 మంది ఔత్సాహిక విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ఏషియన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ వై రాజేష్ , ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డి రూప స్వర్ణకుమారి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# గుంతకల్లు మీదుగా శబరిమలకు ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు(అనంతపురం): ప్రయాణికుల రద్దీ నియంత్రణకు శబరిమలకు గుంతకల్లు డివిజన్ మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. కాచిగూడ-కొట్టాయం-కాచిగూడ (వయా గుత్తి) ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాచిగూడ-కొట్టాయం (నం. 07133) రైలు ఈ నెల 14, 21, 28 తేదీల్లో కాచిగూడలో మధ్యాహ్నం 3-40 గంటలకు బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 6-50 గంటలకు కొట్టాయం చేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07134) ఈ నెల 15, 22, 29 తేదీల్లో కొట్టాయంలో రాత్రి ఎనిమిదిన్నరకు బయలుదేరి, మరుసటిరోజు రాత్రి 11-40 గంటలకు కాచిగూడకు చేరుతుందన్నారు. అలాగే హైదరాబాదు-కొట్టాయం (నం. 07135) రైలు (వయా గుంతకల్లు) ఈ నెల 19, 26 తేదీల్లో మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాదులో బయలుదేరి, మరుటిరోజు మధ్యాహ్నం 4-10 గంటలకు కొట్టాయం చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07136) ఈ నెల 20, 27 తేదీల్లో కొట్టాయంలో సాయంత్రం 6-10 గంటలకు బయలుదేరి మరుటిరోజు రాత్రి 11-45 గంటలకు హైదరాబాదు(%ఎఎవథీుఋఽ%)కు చేరుతుందన్నారు.%నాందేడ్-కొల్లాం (నం 07139) ప్రత్యేక రైలు (వయా గుంతకల్లు) ఈ నెల 16న నాందేడ్‌లో ఉదయం 8-20 గంటలకు బయుదేరి మరుసటి రోజు రాత్రి పదిన్నరకు కొల్లాం చేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07140) ఈనెల 18న కొల్లాంలో తెల్లవారుజాము రెండున్నరకు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 12 గంటలకు నాందేడ్‌కు చేరుతుందన్నారు. మౌలాలి-కొల్లాం ప్రత్యేక రైలు (నం. 07141) (వయా గుంతకల్లు) ఈనెల 23, 30 తేదీల్లో మౌలాలిలో మధ్యాహ్నం 2-45 గంటలకు బయలుదేరి, మరుసటిరోజు రాత్రి పదిన్నరకు కొల్లాం చేరుతుందన్నారు. దీని తిరుగుప్రయాణపు రైలు (నం. 07142) ఈ నెల 25, డిసెంబరు 2న కొల్లాంలో తెల్లవారుజాము రెండున్నరకు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 1 గంటకు మౌలాలికి చేరుతుందని వివరించారు.

# వైసీపీ సభ్యులపై మంత్రి నారా లోకేశ్ ఫైర్

**అమరావతి, నవంబర్ 14:**

శాసన మండలిలో గురువారం వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా పారిపోయారంటూ మంత్రి డోలా ఎద్దేవా చేశారు. మంత్రి డోలా వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014 19 మధ్య నాటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పారిపోలేదా? అంటూ టీడీపీ సభ్యులను వైసీపీ సభ్యులు నిలదీశారు. దీంతో వైసీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారుగత ప్రభుత్వంపై చంద్రబాబు రెండేళ్లు సభలో ఉండి పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన తల్లిని అవమానించడంతోనే సభను నుంచి ఆయన చాలెంజ్ చేసి వెళ్లిపోయారన్నారు. అయినా చంద్రబాబు అసెంబ్లీకి రాకున్నా.. తమ పార్టీ ఎమ్మెల్యేలు వచ్చారన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ వెంటనే ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ జోక్యం చేసుకున్నారు. తల్లిని అవమానించిన వారిని తాము ప్రోత్సహించమని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వారికి టికెట్లు ఇస్తే.. ప్రోత్సహించినట్లు కాదా? అని బొత్స సత్యనారాయణను ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు.

### మండలి చైర్మన్ ఎదుట వైసీపీ ఎమ్మెల్సీల ఆందోళన..

తమ ఎమ్మెల్సీ పదవులకు రెండు నెలల క్రితమే రాజీనామా చేసినా.. మండలి చైర్మన్ వాటిని ఆమోదించడం లేదని వైసీపీ నేతలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, పోతుల సునీతలు ఆరోపించారు. ఆ క్రమంలో మండలి చైర్మన్ ఎదుట వారు ప్లకార్డులతో ఆందోళనకు దిగారు. తమ రాజీనామాలను వెంటనే ఆమోదించాలని ఈ సందర్భంగా చైర్మన్‌ను వారు డిమాండ్ చేశారు. ఈ రాజీనామాలు తన పరిశీలనలోనే ఉన్నాయని మండలి చైర్మన్.. ఈ సందర్భంగా వారికి సమాధానం ఇచ్చారు.

# దేవరపల్లి భాష్యం స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం





అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి భాష్యం స్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారులు ఎం. తిరుమలదాసు,కె.ఆర్. ఎస్.వి.వి. అప్పారావు వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యాశాఖాధికారి అప్పారావు మాట్లాడుతూ పిల్లల చేతుల్లో దేశభవిష్యత్తు ఉంటుందని చెప్పిన దార్శనికుడు, భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా చిన్నారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు.విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించడానికి కావలసిన జ్ఞానం . నైపుణ్యాలను సాధించాలని అన్నారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి. పేరయ్య నాయుడు మాట్లాడుతూ చిన్నపిల్లల హక్కులను కాపాడే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరూ తీసుకోవాలని తద్వారా మెరుగైన సమాజం సార్థకమవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా వైస్ ప్రిన్సిపల్స్ ఎం. వెంకటేశ్వరరావు, సుదీషా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను పరిశీలించిన చంద్రశేఖరరెడ్డి





అక్షరవిజేత, శ్రీశైలం :

శ్రీశైలం మహాక్షేత్రంలో ఈనెల 2వ తేదీన ప్రారంభమైన కార్తీక మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ కార్తీకామాసోత్సవాల సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తున్నారు.భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వివిధ విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగింది. ముఖ్యంగా భక్తులకు వసతి, దర్శనం, మంచినీటి సరఫరా, అన్నప్రసాదవితరణ, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ తదితర ఏర్పాట్లకు సంబంధించి పలు ప్రత్యేక చర్యలు చేపట్టబడ్డాయి.శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో క్షేత్రాన్ని సందర్శించే అవకాశం ఉంది ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి ఈ.చంద్రశేఖరరెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పాతాళగంగ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా గంగాధర మండపం నిర్వహించనున్న జ్వాలాతోరణ ఏర్పాట్లను కూడా పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారులు బి. మల్లికార్జునరెడ్డి, జి.స్వాములు, సంబంధిత సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శ పాఠశాల మండల పరిధిలోని పలు పాఠశాలలో

# వైభవంగా బాలల దినోత్సవం వేడుకలు





రామసముద్రం.నవంబర్14 అక్షర విజేత.

రామసముద్రం మండలం దిన్ని పల్లె సమీపంలోని ఆదర్శ పాఠశాల మరియు మండల పరిధిలో పలు పాఠశాల లో బాలల దినోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, సీతారామస్వామి, రాజేష్ స్వామి, స్కూల్ చైర్మన్ బాలాజీ మాట్లాడుతూ బాలల దినోత్సవం రోజున ప్రతి పిల్లలకు ప్రేమ,గౌరవం, వారి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి వెళ్లాలని పిల్లలే దేశానికి పునాదని పేర్కొన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే దాగి ఉన్నదని అన్నారు. అలాగే గురువారం మండల పరిదిలోని పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా రామసముద్రం జడ్పీ హైస్కూల్, మట్లవారిపల్లె జడ్పీ హైస్కూల్, అరికెల చెంబకూరు,మండల కేంద్రం లోని తూర్పు పాఠశాల, కేసీ పల్లె జడ్పీ హైస్కూల్ లలోని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమం ఆటలుపోటీలు,వక్రుత్వ వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ కు పిల్లలంటే ఎంతో ప్రాణమని, ఆనాడు వారు పిల్లలతో ఎక్కువ సమయం గడిపే వారిని ఆనాడే నవంబర్ 14 ను బాలల దినోత్సవం గా ప్రకటించడం జరిగింది అన్నారు. విద్యార్థులు ఆటపాటలతో పాటు విద్యారంగంలో ముందుకు వెళ్లి ఉన్నత శిఖరాలను అధిరోహించనున్నారు. ఈ సందర్భంగా పలు పాఠశాల లలో చదివే విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ హెచ్ ఎం చిట్టిబాబు,బాలసుబ్రమణ్యం, నాగరాజు ఉపాధ్యాయులు విద్యార్థులు ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనముగా మండల తెలుగు యువత అధ్యక్షుడు





## -అన్వేష్ జన్మదిన వేడుకలు....

## -శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు......

అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా,తొండంగి మండల తెలుగు యువత అధ్యక్షుడు బంటుపల్లి అన్వేష్ జన్మదిన వేడుకలు తెలుగు తమ్ముళ్ల ఆనందోత్సవాల మధ్య ఘనముగా జరిగినవి. యువనేత యనమల రాజేష్ ముఖ్య అతిథిగా విచ్చేసిన అన్వేష్ జన్మదిన వేడుకలు తుని మండలం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొండంగి నుంచి కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీతో వచ్చిన అన్వేష్ కు పార్టీ సీనియర్ నాయకులు క్యాంపు కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం కేక్ కటింగ్ జరిగింది. యనమల రాజేష్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బంటుపల్లి అన్వేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్ ,సిద్దా రాంబాబు, సరిపిల్లి బాబూరావు, అరిగెల నర్సింహమూర్తి,దూలం మురళి,దామెర పెదబాబు,మాకినీడి సురేష్, మురాలశెట్టిత్రాచు, దూలం చిన సత్యనారాయణ,బుద్దాల సత్యనారాయణ,నాగం పరమేష్, నాగం నాగబాబు,నేమాల కృష్ణ,మల్లిపాము సత్తిబాబు,పెదిరెడ్ల దుర్గాప్రసాద్, ఖండవల్లి గణేష్, సంగిశెట్టి రమేష్,

## తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించిన దేశం నాయకులు



అక్షర విజేత, దేవరపల్లి

గోపాలపురం నియోజకవర్గం ..దేవరపల్లి మండలం లక్ష్మీపురం గ్రామం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పలపాటి రవికిరణ్ (కిట్టు) ఇటీవల మృతి చెందారు వారి కుటుంబసభ్యులను గురువారం పరామర్శించిన కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి , అల్లూరి విక్రమాదిత్య , కాకర్ల సత్యేంద్ర గ్రామ టిడిపి నాయకులు బొల్లిన శ్రీధర్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు..

## ఎర్నాగుడెం లో పార్దిండియా ఆధ్వర్యంలో బాలల దినోత్సవం



అక్షర విజేత, దేవరపల్లి

14 నవంబర్ న బాలల దినోత్సవం సందర్భముగా పార్ద్ ఇండియా, ఇ రకాన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న యర్నగూడెం ఎంపీపీ స్పెషల్ స్కూల్,మరియు శ్రీ బొల్లిన గంగరాజు జిల్లాపరిషత్ స్కూల్లో నిర్వహిస్తున్న ఆఫ్టర్ స్కూల్ సెంటర్స్ లో డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విద్యార్దులకు బహుమతులు స్కూల్ ప్రధానోపాధ్యాయులు ద్వారా బహుమతులను అందించారు,ఈ కార్యక్రమంలో రవిబాబు,ఉభాచంద్రరావు,ఉపాద్యాయులు,పార్డ్ ఇండియా సభ్యులు సోమశెట్టి వెంకట్రావు,హేమాకుమార్,గుద్దే నాగమణి,బేతాళ నాగమణి,విద్యార్దులు పాల్గొన్నారు.

## మండలంలోగ్రామ పంచాయతీల అభివృద్ధిపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ....ఎంపిడీఓ వెంకట నారాయణ.



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా, కోటనందూరు మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై క్షేత్రస్థాయి సిబ్బందికి ఎంపీడీవో పి వెంకటనారాయణ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులు చేయడానికి వార్షిక ప్రణాళికలు ఎలా సిద్ధం చేయాలో, పనులు గుర్తింపు, ప్రజా అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టే విధంగా ఈ శిక్షణా తరగతులు నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి, ఏపీఎం సూర్య కుమారి, ఏపీఓ రాజగోపాల్, అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీ లు, ఎంఎల్ఓ లు, వివో ప్రెసిడెంట్లు, మరియు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్స్ అపార్ ఐ.డి నిమిత్తము డీఈవో రమేష్ సందర్శన...

అక్షర విజేత కోటనందూరు.



కాకినాడ జిల్లా కోటనందూరు మండలం స్టూడెంట్స్ అపార్ ఐడీ నిమిత్తము డీఈవో రమేష్ మండల విద్య శాఖ కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. మండలంలో మొత్తం విద్యార్థిని విద్యార్థులు 5827 మంది ఉండగా ఇప్పటికీ 4380 మంది విద్యార్థిని విద్యార్థులకు అపార్ జనరేట్ అవడం జరిగినది. మిగిలినవి త్వరగా పూర్తి చేయాలని మండల విద్యా కార్యాలయ సిబ్బందికి సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటరామశేఖర్, సి ఆర్ పి శేఖర్, మణేష్, జిల్లా కార్యాలయ సిబ్బంది దయానంద్, భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేశ తొలి ప్రధాని పండిత్ జోహార్ లాల్ నెహ్రూ 135వ జయంతి... భీమవరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతారామ్...

లిఅక్షరవిజేత,భీమవరం:



పశ్చిమగోదావరి జిల్లా భీమవ రం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ తొలి ప్రధాని పండిత్ జోహార్ లాల్ నెహ్రూ 135వ జయం తిని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతారామ్ ఆధ్వర్యంలోగురువారం నిర్వహించారు. భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అంకెం సీతారాం పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు.భీమవరం ఇన్చార్జి అంకేం సీతా రామ్ మాట్లా డుతూ అతీతమైన ప్రేమ కలిగిన వ్యక్తి జోహార్ లాల్ నెహ్రూ ఆయన పుట్టిన రోజున చిల్డ్రన్స్ డే గ్రంథాలయ వార్షికో త్సవాలు జరుపు కోవడం చాలా శుభ పరిణామం భారత దేశంలో బ్రిటిష్ వ్యతిరేక పోరాట సమ యంలో 11 సంవత్సరాల పాటు చీకటి జైలు జీవితం గడిపిన వ్యక్తి తనకున్న కొంత ఆస్తులు 97 %శాతం ప్రభుత్వ పరం చేసినటువంటి వ్యక్తి జవహర్ లాల్ నెహ్రూ అంతే కాక తన సొంత ఇంటిని ప్రభు త్వ ఆసుపత్రి కి ఇచ్చినటు వంటి వ్యక్తి భారతదేశ మొట్ట మొదటి ప్రధానమంత్రి జవహ ర్ లాల్ నెహ్రూ భారతదేశానికి పలు పరిశ్రమలు ప్రాజెక్టులను నెలకొల్పి భారతదేశ అభివృ ద్ధికి దోహద పడిన వ్యక్తి జవ హర్ లాల్ నెహ్రూ అని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో బోనం.రవికు మార్,గంజాల సుబ్రమణ్యం, సోడాదాసి సెల్వియా,అయ నంపూడి రామరాజు,వంశి రెడ్డి ,రాజ్ కుమార్,ఆకుల తేజ ,రవి, జార్జి ,మేడపాటి సాగర్ , మద్దల సాయికు మార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్షర విజేత

15 శుక్రవారం , నవంబర్ 2024

# లైఫీయస్ ఫార్మా పరిశ్రమ ముందు కోన ప్రజల ఆందోళన...





### -ఆందోళనకారులతో ఆర్డీవో సంప్రదింపులు...

### -వారంలో పరిష్కరిస్తామని హామీ.

**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా,తొండంగి మండలంలో లైఫీయస్ ఫార్మా పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్యం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి,తమ ప్రాణాలను పణంగా పెట్టలేమని కోనగ్రామాలు భగ్గుమంటున్నాయి.తక్షణమే కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని లేదా విషతుల్యమైన కర్మాగారాన్ని ఎత్తి వేయాలంటూ ఆ ప్రాంతంలో గల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పరిశ్రమ యాజమాన్యం కాలుష్యనియంత్రణపై చెబుతున్న కాకమ్మ కట్టుకథలు నమ్మే స్థితిలో లేమని కుండబద్దలు కొడుతున్న ఆ ప్రాంత ప్రజలు ఒకే మాటపై నిలిచి కర్మాగారం ముందు ఆందోళనకు దిగారు.ప్రజల ఆందోళన ఉధృతం కాకుండా పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి హుటాహుటిన పరిశ్రమ వద్దకు చేరుకున్నారు.ప్రజల డిమాండ్లను చాలా ఓపికగా తెలుసుకున్న ఆర్డీవో పరిస్థితిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.అన్ని గ్రామాల ప్రజలతో సంప్రదింపులు జరిపి సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని ఆర్డీవో హామీతో ఆందోళన విరమించారు.కాలుష్య రహిత కర్మాగారం నిర్మిస్తే తమకు అభ్యంతరం లేదని,ఇదే సమయంలో ప్రతి కుటుంబానికి ఉద్యోగ కల్పన,ఉచిత వైద్యం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేసారు.ఈవిషయంలో యాజమాన్యం వెనకడుగు వేస్తే ఎలాంటి ఉద్యమాలకైనా వెనుకాడబోమని కోన గ్రామాలు హెచ్చరించాయి.

# శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

అక్షరవిజేత, ప్రత్తిపాడు ప్రతినిధి: ఏలేశ్వరంమండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో సర్వాంగ సుందరంగా పునర్నిర్మానించిన గ్రామదేవత శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం పురోహితులు సురేష్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం విఘ్నేశ్వర పూజ,శాంతి హెూమం మొదలగు కార్యక్రమాలతో అర్చకుల వేదమంత్రాలతో,సన్నాయి వాయిద్యాలతో అంగరంగ వైభవంగా ప్రారంభించారు.అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సుమారు 8 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాష్,ఎంపీటీసీ బుద్ధ సత్యవతి ఈశ్వరరావు,బుద్ధ నాగభూషణరావు,బుద్ధ సన్యాసి బాబు,బుద్ధ కృష్ణ బాబు,కెనరా బ్యాంకు మేనేజర్ పెదకంశెట్టి గోవిందరావు ఆహ్వానం వరకు వివిధ జిల్లాల నుండి నాయకులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాష్, బుద్ధ కృష్ణబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహాయ సహకారాలతో పాటు గ్రామాల్లో ఉన్న అన్ని దేవాలయాల కమిటీలు,చిన్ననాటి స్నేహితుల సహకారంతో,మరీ ముఖ్యంగా గ్రామ ఆడపడుచుల సహకారంతో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు వారు తెలిపారు.ఆలయ శిల్పి ఆడారి వీరబాబుని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర గౌరీ సంఘ సభ్యులు బుద్ధ శివాజీతో పాటు కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి,జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకటరావు,శిలపరశెట్టి వెంకన్నబాబు,నల్లమిల్లి కృష్ణ బాబు,వేగి వీర ప్రభాకర్,పెంటకోట మూర్తి,దాడి చిన్న బుజ్జి,పెంటకోట శ్రీరాములు,చదరం చంటిబాబు,కాళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# వేద స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు







**అక్షర విజేత చిలకలూరిపేట**

స్థానిక చిలకలూరిపేట వేద స్కూల్ నందు ఈరోజు అనగా నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమము వందేమాతరంతో ప్రారంభించారు .విద్యార్థిని విద్యార్థుల ఉపన్యాసాలు సాంస్కృతిక కార్యక్రమాలు చూసేవారికి చూడముచ్చటగా సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి అనుటకు ఏ మాత్రం అతిశయోక్తి కాదు. చిన్నారుల జాతీయ నాయకుల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి .విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ గిరి పేర్సీస్వరూప విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ,నేటి విద్యార్థులే రేపటి పౌరులు అనేది సార్థకం అవ్వాలి అంటే అకుంఠిత దీక్ష పట్టుదల ఆత్మవిశ్వాసము చిన్ననాటి నుండే అలవర్చుకోవాలని తెలియజేశారు. అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏదైనా ఒక పని చేసేటప్పుడు బాధ్యతాయుతంగా చేయాలని వాటి సత్ఫలితాలు భవిష్యత్తుకు పునాదులు వేయడానికి తోడ్పడాలని అన్నారు .అందుకు అనేక మహనీయుల జీవితాలే మనకు మార్గ నిర్దేశికాలు ,వారి అడుగుజాడలలో నడుస్తూ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి. ఈరోజు నవంబర్ 14వ తేదీ నెహ్రూ జయంతి. నెహ్రూ ఆగర్భ శ్రీమంతుడు అయినప్పటికీ ,తన సుఖమయ జీవితం త్యాగం చేసి జైలు శిక్షణ కూడా సంతోషంగా అనుభవించారు. దేశ పునాది విద్యార్థులే కాబట్టి వారికి విద్య అవసరాలు అందిస్తే దేశ భవిష్యత్తు ముందుకు పోతుందని తద్వారా దేశం అభివృద్ధి మార్గంలో నడుస్తుందని పంచవర్ష ప్రణాళికలు రూపొందించారు. వాటిని అమలు చేశారు .నెహ్రూ కి పిల్లలున్న గులాబీ పువ్వులన్నా ఆయనకు ప్రీతి ఎక్కువ అందుకేనేమో నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా ఏర్పడింది .ఈ కార్యక్రమంలో పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసెఫ్ ,పాఠశాల ఇంచార్జ్ స్వరూప ,జి శ్రీలక్ష్మి, టీనా ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .






### జీడీ మామిడి పంటలకు ఇన్సూరెన్స్ పై

# రైతులకు అవగాహన... ఉద్యాన శాఖ అధికారి.



**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా కోటనందూరు మండలం %ఖ.జు% చిన్నయ్యపాలెం గ్రామం లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో జీడీ మామిడి రైతులకు ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ ఇన్సూరెన్స్ లో భాగంగా ఒక ఎకరం కు రూ1500 లు చొప్పున కడితే ఒక ఎకరం కు 30000 రూపాయలు చొప్పున ఇన్సూరెన్స్ వస్తుంది అని తెలియజేయడం జరిగింది. అయితే ఈ ఇన్సూరెన్స్ అనేది వాతావరణ ప్రభావం వల్ల నష్టం జరిగితే వర్తిస్తుంది అని తెలియజేస్తూ ఈ నెల 15 ఇన్సూరెన్స్ కట్టడానికి చివరి తేదీ అని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా పామ్ ఆయిల్ పంట సాగు, సబ్సిడీ లగురించి రైతులకు వివరించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ఉద్యాన సహాయకులు లగుడు శ్రీను, నాయకులు అంకంరెడ్డి రమేష్ ,గ్రామ రైతులు,పాల్గొన్నారు



## ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు శుభాకాంక్షలు తెలిపిన మానవతా కన్వీనర్



**అక్షర విజేత, దేవరపల్లి**

గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు జన్మ దినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ శుభాకాంక్షలు తెలియజేసినారు. మరియు పల్లంట్ల శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఈదుపుగంటి శివరాం ప్రసాద్, బలుసు సత్యనారాయణ, మొక్కపాటి శ్రీనివాసరావులు పట్టు సాలువా కప్పి పూల కుండీ అందించి శుభాకాంక్షలు తెలియజేసినారు మరియు డిసెంబర్ నెల 1 తేదీ ఆదివారం ఆలయం వద్ద నిర్వహించే కార్తీక వనసమారాదన మహోత్సవానికి ఆహ్వానించినారు ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల మానవత హెల్త్ డైరెక్టర్ కరుటూరి పానయ్య , నల్లమటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్టంలో మూడవ ర్యాంకు సాధించిన బాల మేధావి విద్యార్థిని

**-దక్షిణ హిందీ ప్రచార సభ నిర్వహించిన పరీక్షల్లో ప్రభంజనం సృష్టించి రాష్టంలో 3 వ ర్యాంకు సాధించిన విద్యార్థి**

**-హిందీ ప్రాథమిక పరీక్షల్లో రాష్టంలో మూడవ ర్యాంకు సాధించిన బాల మేధావి విద్యార్థి**




**అక్షర విజేత డి హిరేహాల్**

అనంతపురం జిల్లా డి. హిరేహాళ్ మండలం పరిధిలోని కళ్యం గ్రామంలో ఉండు బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఈ సంవత్సరం దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించిన పరీక్షల్లో హిందీ పరిచయ్ కు 30 మంది విద్యార్థులు హిందీ ప్రాథమిక కు 51 మంది మొత్తం 81 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా ఒకరు ఉత్తీర్ణత పొంది 80 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి అద్భుతమైన ఫలితాలు సాధించడం జరిగింది. ఇందులో 10వ తరగతి చదువుతున్న కళ్యం గ్రామానికి చెందిన విద్యార్థిని సి.నవ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అయిన తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో నిర్వహించిన పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర మూడవ ర్యాంకు సాధించి విజయ కేతనం ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని నవ్య ను పూలమాల శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ హిందీ ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతుల అందజేయడం జరిగింది.ఆయన మాట్లాడుతూ దక్షిణ భారత హిందీ ప్రచార సభ పరీక్షా కేంద్రాన్ని మంజూరైన మొదటి సంవత్సరంలోనే రాష్టంలో మూడవ ర్యాంకు సాధించడం అభినందనీయం అదే విధంగా మన జాతీయ గీతాన్ని మరియు జాతీయ పతాకాన్ని ఎలా గౌరవిస్తామో అలాగే జాతీయ భాష అయిన హిందీని గౌరవించాల్సిన అవసరం గౌరవించి నేర్చుకోవాల్సిన అవసరం అలా ఉంది హిందీ భాషను ఎవరైతే బాగా నేర్చుకుంటారు వాళ్లు దేశంలో ఏ రాష్టంలో నైనా సునాయాసంగా జీవించగలుగుతారని తెలియజేశారు. అదేవిధంగా హిందీ భాషాభివృద్ధికి తెలుగు ఇంగ్లీష్ భాషలే కాకుండా హిందీ భాషాభివృద్ధికి కూడా కంకణం కట్టుకుని ముందుకు సాగుతున్న బాల మేధావి యాజమాన్యాన్ని ఆయన అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో పాఠశాల కరస్పాండెంట్ ఎం వన్నూరు స్వామి ప్రధానోపాధ్యాయుడు హరికృష్ణ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి కిహార్వర్డ్ విశ్వవిద్యాల యంలోఅంతర్జా తీయ సదస్సుకు ఎంపిక...



**అక్షరవిజేత,భీమవరం:**

భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం ఏఐడీఎస్ చదువుతున్న విద్యార్థి శ్రీధర శ్యామ్ చంద్రా భోట్ల హార్వర్డ్ విశ్వవిద్యాల యంలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే అంతర్జా తీయ సదస్సుకు ఎంపికయ్యా రని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు చెప్పారు. ఈ మేరకు హార్వర్డ్ విశ్వవిద్యా లయం లోని హార్వర్డ్ కాలేజ్ ప్రాజెక్ట్ ఫర్ ఏషియన్ అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ విభాగం నుండి విద్యార్థికి ఆహ్వానం అందినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన శ్రీధర శ్యామ్ ను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ శ్యామ్ మాట్లాడుతూ హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఏషియన్ అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్( హెచ్ పి ఏ ఐ ఆర్) ఆధ్వర్యంలో జరిగే సదస్సులో తనకు పాల్గొనే అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా భవిష్యత్తు తరాల జనరేషన్ కు మార్గం చూపటం అనే అంశంపై సదస్సు ప్రధానంగా చర్చించనున్నదన్నారు. సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా చాలామంది పాల్గొంటున్నారు. సదస్సుకు కూడా అంతర్జాతీ య ప్రముఖులు హాజరవు తారని విద్యార్థి వెల్లడించారు.

## ద్వారకాతిరుమల చిన వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**అక్షర విజేత, దేవరపల్లి**

గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్ రాజు జన్మదిన పురస్కరించుకుని ద్వారకాతిరుమల మండలం ద్వారకా తిరమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు వీరికి ఆలయ ఈవో సిబ్బంది ఘన స్వాగతం పలికారు అనంతరం వేద పండితులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు వేద పండితులు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును ఆశీర్వచనాలు అందజేశారు అనంతరం వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు శుభాకాంక్షలు తెలిపిన దేశం నాయకులు.



**అక్షర విజేత, దేవరపల్లి.**

గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు జన్మదిన వేడుకలు నల్లజర్ల లోని స్టార్ గ్రౌండ్ కళ్యాణ్ మండపం లో నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేవరపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గన్నిమని హరికృష్ణ, ఉప్పులూరి రామారావు, ఎలమాటి అక్కిరాజు, పిన్నమని సతీష్. తదితర దేవరపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యే మద్దిపాటికి శుభాకాంక్షలు తెలియజేశారు

## నటులు మురళి మోహన్ చేతులమీదుగావేకువ రేఖలు" పుస్తకావిష్కరణ...

**అక్షరవిజేత,భీమవరం:**



వార్తాసుధ /ఫిల్మ్ నగర్.సీనియర్ నటులు మాగంటి మురళి మోహన్ కార్యాల యంలో వారి చేతులమీదుగా వేకువరేఖలు" పుస్తకావిష్కరణ వారిచేతుల మీదుగాజరిగింది.

పుస్తకాలు, రచన పట్ల వారికి మక్కువ ఎక్కువని రచయి తలు, కవులు, జర్నలిస్టులు సమాజానికి మార్గ దర్శనం చేస్తారని..సినిమా రంగంలో కూడా రచయితల తరువాతే ఎవరైనా అని వారు సరస్వతీ పుత్రులని రచయితలను ఈసందర్బంగా కొనియాడారు.వేకువరేకలు కవితా సంపుటి బావుందని సుధాకర్.జిల్లా వాసి కావడం ఆనందానిచ్చిం దన్నారు.రచయిత సుధాకర్ ని అభినందిస్తూ.సినిమాల్లో రచయితగా ప్రయత్నించమని హితవు పలుకుతూ ఆయనకు అభినందనలు తెలియజే సారు.అనంతరం రచయిత సుధాకర్ మురళీ మోహన్ జ్ఞాపి కతో సత్కరించారు.కార్యక్రమంలో మూవీ కో. డైరెక్టర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు..

## "గాన కోకిల" శ్రీమతి పి.సుశీల (88) కి "జన్మదిన" శుభాకాంక్షలు...

**అక్షరవిజేత,తణుకు :**




"గాన కోకిల" శ్రీమతి పి.సుశీల 89 వ జన్మదినం సందర్భంగా వారికి తణుకు సమీపంలోని పాలంగి గ్రామస్థులు కోట రామ ప్రసాద్, శ్రీమతి వరలక్ష్మి దంప తులు వారికి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పి.సుశీల కుటుం బానికి తణుకు కు గల బాంధ వ్యాన్ని కోట రామ ప్రసాద్ శ్రీమతి కోట వరలక్ష్మి దంపతు లు గుర్తుచేసుకున్నారు. తణు కులో రాయసం శర్మ సతీమ ణి రాజ్యలక్ష్మి పి.సుశీల ఆడ పడుచు. ఆ బంధుత్వ రీత్యా శ్రీమతి పి.సుశీల, వారి భర్త డా.మోహన రావు,కుమారుడు 1988 మే నెల 26 వ తేదీన తణుకులోని వారి ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలిసి కొని ఆనాడు ఏలూరు నుండి ప్రచురితమయ్యే "రత్న గర్భ" తెలుగు దిన పత్రిక జిల్లా రిపోర్టర్ గా నున్న కోట రామ ప్రసాద్ రాయసం శర్మ ఇంటి లో పి.సుశీల, వారి భర్త డా.మోహన రావు, కుమారు డును కోట రామ ప్రసాద్, భార్య కోట వరలక్ష్మి, సోదరి కొండూరు (కోట) శార్వాణి లతో కలిసి వారి ఆప్యాయ తను పంచుకొన్నారు.ఆనాడు శ్రీమతి పి.సుశీల వారి భర్త డా.మోహనరావు దంపతులు తమతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడారనీ, వారి కుమారు ణ్ణి పరిచయం చేశారనీ గుర్తు చేసుకున్నారు. వారి కుమారు డు ఆనాడు పుట్టపర్తి, భగవా న్ సత్యసాయి విద్యాసంస్థలో పదవ తరగతి చదుచున్నాడని శ్రీమతి పి.సుశీల వారి కుమా రుడును పరిచయం చేశారనీ, వారి భర్త డా.మోహనరావు వారి ఇంటికి మద్రాసు రమ్మని ఆహ్వానించి తన డైరీలో గ్రీన్ ఇంకు పెన్ తో వారి ఇంటి అడ్రసు వ్రాసి ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పి.సుశీలను ఒక పాట పాడ మని కోట రామ ప్రసాద్ కోరగా, వారు కృష్ణుని పై ఒక పాట పాడారని గుర్తు చేసుకున్నారు. పి.సుశీల జన్మ దినం సంద ర్భంగా కీ.శే. శ్రీ రాయసం శర్మ సతీమణి రాయసం రాజ్యలక్ష్మి పేరున వారి ఇంటిలో నడుప బడుచున్న రాయసం రాజ్యల క్ష్మి సంగీత పాఠశాల" ప్రిన్సిపా ల్ భమిడి కమలాదేవి తో కోట రామ ప్రసాద్ సంభాషించి ఆనాటి జ్ఞాపకాలను నెమరువే సుకున్నారు.ఈ సందర్భంగా సంగీత ప్రియులందరి పక్షాన కోట రామ ప్రసాద్, కోట వరలక్ష్మి దంపతులు "గాన కోకిల పి.సుశీల కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మల్ల గణేష్ ను వరించిన రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ పదవి...






**అక్షర విజేత కోటనందూరు.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ గా తుని పట్టణానికి చెందిన మళ్ల గణేష్ నియమితులయ్యారు. 2022 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీలో చేరిన గణేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కార్యదర్శిగా గణేష్ పార్టీకి అనేక సేవలు అందించారు. వార్డు అధ్యక్షుడుగా, కౌన్సిలర్ గా ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజా మన్ననలు పొందాడు. ఒకానొక సమయంలో పార్టీని వీడుతారని గుసగుసలు వినిపించినప్పటికీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి సభా పక్ష నేత యనమల రామకృష్ణుడు ను వీడలేదు. యనమల దివ్య తుని నియోజకవర్గానికి అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుండి దివ్య గెలుపులో కీలక పాత్ర పోషించి తుని పట్టణంలో భారీ మెజార్టీ రావడానికి తనవంతు కృషి చేశారు. పార్టీకి గణేష్ చేసిన సేవలు గుర్తించిన యనమల రామకృష్ణుడు రాష్ట్రస్థాయి గవర కార్పొరేషన్ డైరెక్టర్ పదవి కట్టబెట్టారు. ఈ సందర్భంగా గణేష్ ను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు అభినందించారు. తుని పట్టణ టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ నన్ను గుర్తించి నాకు రాష్ట్రస్థాయి పదవి ఇచ్చినందుకు యనమలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీకి ప్రజలకు మరింత సేవ చేసుకుంటానని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఇనుగంటి సత్యనారాయణ, మోటుకూరి వెంకటేష్, కుక్కడపు బాలాజీ, రామచంద్రరాజు, దంతులూరి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు జన్మదిన వేడుకలు





**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల గ్రామంలో స్టార్ గ్రౌండ్ కల్యాణ మండపంలో గురువారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా వేడుకలు నిర్వహించారు. గోపాలపురం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్డీఏ కూటమి నాయకులు,, అన్ని శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ప్రజాప్రతినిధులు హాజరై ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేవరపల్లి మండలం టిడిపి అధ్యక్షుడుఆంద్రూ అనిల్, గన్నిమని హరికృష్ణ, ఉప్పులూరు రామారావు, పెనుమత్స సుబ్బరాజు, సుంకర దుర్గారావు, కోయిలమూడి చినబాబు సుధారాణి,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డి. సువర్ణ రాజు. గోపాలపురం టిడిపి అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, నల్లజర్ల మండల టిడిపి అధ్యక్షుడు తాతన సత్యనారాయణ, యద్దనపూడి బ్రహ్మరాజు, ద్వారకాతిరుమల మండల టిడిపి అధ్యక్షుడు లంక సత్యనారాయణ తదితర




తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి నాయకులు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మద్దిపాటి కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అందజేశారు.

## బాలలు లక్ష్యాన్ని నిర్దేశిం చుకుని విద్యతో ఉన్నత స్థానాలను అధిరోహించాలి...





### -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

**అక్షరవిజేత,భీమవరం:**

గురువారం స్థానిక ఏ ఆర్ కె ఆర్ మున్సిపల్ హైస్కూల్ నందు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భవిష్యత్తులో సమాజాన్ని నడిపించే దార్శనికులు నేటి బాలలే అన్నారు. పిల్లలు అనవస విషయాలపై దృష్టి పెట్టకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకుని జీవితంలో మంచి స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. పిల్లలు చరవాణి, సినిమాలు, సోషల్ మీడియా, మత్తు పదార్థాలు తదితర దురలవాట్లకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. చెడు త్రోవ పట్టించే విషయాలలో దూరంగా ఉంటూ తోటి స్నేహితులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జీవితంలో కృతజ్ఞతా భావం అనేది ఎంతో ముఖ్యమైనదని గురువు, తల్లిదండ్రులు, సమాజం పట్ల ఎల్లప్పుడు కృతజ్ఞతా భావం కలిగి ఉండాలని, తోటి వారిని గౌరవించడం వంటి ఆరోగ్యక రమైన అలవాట్లను పిల్లలు అలవర్చుకో వాల న్నారు. ఇటువంటి మంచి అలవాట్ల వలన మానసిక, శారీరక ఆరోగ్యం మెండుగా ఉంటుం దన్నారు. బాలలకు కొన్ని ప్రత్యేక హక్కులు రాజ్యాంగం ద్వారా సంక్రమించ బడ్డాయని వాటిపై అవగాహన కలిగి సమాజంలో ముందుకు నడవాలి అన్నారు. నిర్బంధ విద్యా వ్యవస్థ అనేది కూడా రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కేనని తెలిపారు. సమాజంలో అందరూ చదువుకోవాలని, బాల కార్మిక వ్యవస్థ ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడ దన్నారు.ఆడపిల్లలు చదు వుకునే వయసులో ఏకాగ్రత చదువుపై ఉంటే బాల్య వివాహాలు అనేవి ఉండవని, అలా కాకుండా అనవసరవ వ్యాపకాల వలన తల్లిదండ్రులు భయపడి బాల్య వివాహాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ప్రతి బాలిక చదువుపై దృష్టి సారించి ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేవరకు వివాహం, కుటుంబ వ్యవస్థల వైపు దారి మళ్ళకూడదని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి మాట్లాడుతూ పిల్లలకు విద్య నేర్చుకోవడానికి వున్న అవకాశాలు, బాలల హక్కులు, బాల్య వివాహాలను నిరోధించడం, మంచి సత్ప్రవర్తన కలిగి విద్యలో రాణించడం, తదితర విషయాలపై పిల్లలకు దిశా నిర్దేశం చేశారు.చివరిగా వివిధ పోటీల నందు విజేతలుగా నిలిచిన స్కూలు విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికె ట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.కార్య క్రమం అనంతరం బాలల హక్కులపై రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఇ.నారా యణ, జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాతా రాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, మండల విద్యాశా ఖ అధికారి యన్.శ్రీనివాస రావు, ప్రధానోపాధ్యాయులు ఏ.వి. సత్యనారాయణ, ఉపాధ్యా యులు, విశ్రాంత ఉపాధ్యా యులు జి.ఆర్.కె. మూర్తి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ డి.రేణుక, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి నారాలోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే మద్దిపాటి. వెంకటరాజు

అక్షర విజేత, దేవరపల్లి

గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. మంత్రి నారా లోకేష్ స్వగృహం వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే వెంకటరాజు కు ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటరాజుకు నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు..



## వృద్ధాశ్రమం లో ఘనంగా ఎమ్మెల్యే మద్దిపాటి జన్మదిన వేడుకలు..జనసేన పార్టీ ఆధ్వర్యంలో



అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం గొల్లగూడెం భారతి దివ్యాంగుల ఆశ్రమంలో ఘనంగా ఎమ్మెల్యే వెంకటరాజు జన్మదిన వేడుకలు నిర్వహించారు

నల్లజర్ల మండల అయ్యవరం గ్రామానికి చెందిన నల్లజర్ల మండల జనసేన ఉపాధ్యక్షులు గుడిసె శివకృష్ణ శాసనసభ్యులు వెంకటరాజు జన్మదిన పురస్కరించుకుని దివ్యాంగులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం వారికి మిఠాయిలు పంచిపెట్టి వారి మధ్య కేక్ కటింగ్ చేసి వెంకట రాజు జన్మదిన వేడుకలను నిర్వహించారు. గోపాలపురం నియోజకవర్గంలో పలు చోట్ల వృద్ధాశ్రమంలో, అనాధాశ్రమంలో జనసేన నాయకులు పలు అన్నదాన కార్యక్రమంలో నిర్వహించామని మండల ఉపాధ్యక్షులు గుడిసె శివకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కదారి కొండబాబు మండల ఉపాధ్యక్షులు పెనుమాక కిషోర్, మండల ప్రధాన కార్యదర్శి కఠారి సాయితేజ, జనసేన నాయకులు,రుద్ర శ్రీను, వీరమహిళలు సెంథిల్ కుమారి, సౌజన్య జనసేన పార్టీ కార్యకర్తలు జన సైనికులు పాల్గొనడం జరిగింది

## పుస్తకాలు, గ్రంథాల అధ్యయనం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని,

# మేధస్సు, వ్యక్తిత్వ వికాసం పొందుతారు...





### పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

అక్షరవిజేత,భీమవరం:

భీమవరం పట్టణంలోని ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో గురువారం చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలోత్సవం, 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ముందుగా స్వాతంత్ర సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు, భారత ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణ చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పుస్తకాలు పఠనం, గ్రంథాలయాల్లో గ్రంథాలను అధ్యయనం చేయడం ద్వారా దేశంలో ఎందరో స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్తలు, శాస్త్రజ్ఞులు మేధావులు, అధికారులు, ఉద్యోగులు అయ్యారన్నారు. ఈ జ్ఞానం సమాజానికి ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ప్రతీఒక్కరూ పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని కోరారు. పుస్తకాలు అందుబాటులో లేనివారు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎందరో మహానుభావులు గ్రంథాలయాల్లోని పుస్తకాలను అధ్యయనం చేసి, ఉన్నత స్థానానికి చేరుకున్నారని, మహెూన్నత పదవులను సంపాదించారని చెప్పారు. విద్యార్థులు, పిల్లలు దేశ చరిత్ర, ప్రముఖుల చరిత్ర, నీతి కథలు, పంచతంత్ర, పురాణ ఇతిహాసాలను కూడా అధ్యయనం అలవర్చుకోవాలన్నారు. పుస్తకం మంచి స్నేహితుడు వంటిదన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, పుస్తకాల ద్వారా గొప్ప జ్ఞానాన్ని ప్రసాదిస్తాయని చెప్పారు. ప్రతీఒక్కరూ పుస్తకాలను అధ్యయనం చేయడం ద్వారా జ్ఞానాన్ని సంపాదించి, మన జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి గొప్ప పేరు ప్రఖ్యాతులు సముపార్జించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చుని వారితో కలెక్టర్ మమేకమయ్యారు. స్వామి వివేకానంద గురించి తెలియజేశారు. మిమ్మల్ని ప్రత్యక్షంగా మొదటిసారి కలవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు ఈ సందర్భంగా కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులు ఏమైనా ప్రశ్నలు అడగవచ్చు కలెక్టర్ కోరగా విద్యార్థులు మీరు ఎక్కడ చదువుకున్నారని ప్రశ్నించగా తాను పాఠశాల విద్యను సిద్ధార్థ స్కూల్లోనూ, జడ్పీ హైస్కూల్లోనూ చదువుకున్నాను అన్నారు. చదువుకున్న రోజుల్లో తనకు మ్యాథమెటిక్స్ అంటే ఆసక్తి ఎక్కువ ఉండేదన్నారు. మీరు ఏమి అవుదామని అనుకున్నారు అని ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకు చిన్న వయసులో తర్వాత వచ్చే పెద్ద వయసులో ఆలోచనలలో వ్యత్యాసాలు ఉంటాయన్నారు. తాను చిన్నప్పుడు వ్యాపారవేత్త కావాలనుకు న్నానని బదులిచ్చారు. తనకు వ్యవసాయం, ఉద్యానవనం, విద్యా శాఖ అన్న చాలా ఇష్టమని పలువురు విద్యార్థు లు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ తెలిపారు. డియన్ఆర్ కళాశాల పూర్వపు లైబ్రరీయన్ అల్లూరి నరసింహ రాజు మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ పిల్లలను అమితంగా ప్రేమించే వారన్నారు. చిన్నారుల హృదయాలలో ఎక్కడ కల్మషం స్వార్థం వంటివి ఉండవని నిర్మలంగా నిశ్చలంగా ఉంటారు కాబట్టి వారిని ప్రేమించి ఆయన చాచా నెహ్రు అయ్యారన్నారు. ఈ కార్యక్ర మంలో ఇన్చార్జి గ్రంథాలయ అధికారి ఎస్.వెంకటేశ్వర రావు, సంఘ సేవకుడు అల్లు శ్రీనివాస్, మానవత సంస్థలకు చెందిన గ్రంధి కుమార వెంకటేశ్వర ప్రసాద్, కారుమూరి నరసింహ బాబు, కోపల్లె కోటేశ్వరరావు ఇందుకూరి శివాజీ వర్మ , పేరిచర్ల లక్ష్మణ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు బాల్యం- ప్రతిజ్ఞ



అక్షర విజేత:చింతలపూడి/చింతంపల్లి.

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం చింతంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ బాలల దినోత్సవం పురస్కరించుకొని బాలబాలికలచే బంగారు బాల్యం ప్రతిజ్ఞ చేయించారు. నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్ద పడుతున్న పాఠశాలలో ప్రతిజ్ఞ చేయించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా నేను మహత్తరమైన బాల్యాన్ని రక్షిస్తాను, బాల కార్మికులు లేని లోకాన్ని నిర్మిస్తాను, బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు లేని సమాజం కోసం కృషి చేస్తాను, బాలలు అందరూ చదువుకొని ఉన్నత భవిష్యత్తుకు చేరుకోవడానికి నిరంతరం కృషి చేస్తాను అని ప్రతిజ్ఞ చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ పసిపిల్లల నవ్వే దేశానికి నూతన వెలుగులు వారి చదువులు భవిష్యత్తు లోకానికి నూతన బాటలు బంగారు బాల్యం తోనే మహెూన్నత ప్రపంచం సాధ్యమవుతుందని బాలలకు తమ యొక్క దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా దిగుమతి చేయించాలి...

### -జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి...



అక్షరవిజేత,తణుకు:

బుధవారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో ధనలక్ష్మి రైస్ మిల్లును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రం నుండి వచ్చిన రసీదులను, రిజిస్టర్లను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. గోడౌన్ లో ఉన్న ధాన్యం నిల్వల నెట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా మిల్లులకు వచ్చాక ఆలస్యం లేకుండా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కస్టోడియన్ అధికారులను, మిల్లర్ల గుమస్తాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా దిగుమతులుకాగానే రసీదును క్లియర్ చేయాలని అన్నారు. సకాలంలో ధాన్యము దింపుకొని కొనుగోలు ప్రక్రియ విజయవంతం అయ్యేలా రైస్ మిల్లర్లు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై పూర్తి పర్యవేక్షణకు అవసరమైన చోట్ల క్షేత్రస్థాయిలో మండలాలు వారిగా ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఫోన్ ద్వారా రైతులు సందేహాలపై తగిన సలహాలు, సమాచారం పొందుటకు మరియు వారి ఫిర్యాదులు చేయుటకు, వాటి పరిష్కారం కొరకు జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 8121676653 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో ఇరగవరం తహసిల్దార్ ఎం.సుందర్రాజు, కస్టోడియన్ అధికారి ఆకుల గోపాలకృష్ణ, శ్రీ ధనలక్ష్మి రైస్ మిల్లు యజమాని, గుమ్మ స్తాలు, తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయండి

### -వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు.

అక్షరవిజేత, మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :

కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మర్రిపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టడం జరిగింది. ఈ ధర్నానుద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్యా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పై పెనుభరాలు మోతున్నాయి.ధరలు హద్దు అదుపు లేకుండా పెరగడంతో సామాన్య మధ్యతరగతి పరిస్థితి దుర్భరంగా మారుతున్నాయి. విద్యుత్ చార్జీలు పెంచబోమంటూనే ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో 6,400 కోట్ల రూపాయల భారాన్ని ప్రజల పై మోపింది. అదేవిధంగా స్మాట్ మీటర్లు బిగించే ప్రయత్నాలు చేస్తుంది.ట్రూ ఆఫ్ చార్జీలు, స్మాట్ మీటర్లు బిగించే ప్రయత్నాలు విరమించాలని సీపీఎం పార్టీ తరపున మేముడిమాండ్ చేస్తున్నామని చెప్పారు.సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సయ్యద్ రంతుల్లా మాట్లాడుతూ జగన్ పాలనలొఇసుక దర ఇపరీతంగా పెంచడం వల్ల భవన నిర్మాణ పనులు కుంటుబడి పోయాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక అమలు చేస్తామని బాబు పదే పదీ చెప్పాడు.యెక్కడ ఉచిత ఇసుక విధానం అమలులో లేదు.ఇసుక లేక కార్మికులు కుటుంబాన్ని పోషించు కోలేక ఇబ్బందులు పడుతున్నారు.మేము అధికారంలోకి వస్తె మద్యం రెట్లు తగ్గిస్తామని చెప్పారు.ఇప్పుడు మద్యం రెట్లు పెంచడమే గాక వీది వీదిన బెల్టు షాపులు వెలసినాయి..యువతకు



ఉద్యోగావకాశాలు లభిస్తాయి అని చేప్పారు.యెక్కడ ఆ ఊచేలేదు.నిరుద్యోగి భృతి లేదు.నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయి.సోమశిల హై లెవల్ కెనాల్ కి బడ్జెట్ కేటాయించి మెట్ట ప్రాంతం ప్రజలకు త్రాగు సాగు నీరు అందించాలని,అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తానే సూపర్ శిక్స్ అమలు చేస్తానని చెప్పి అందరినీ నమ్మించాడు చంద్ర బాబు అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 5నెలలు గడుస్తున్నా ఏవక్కటి అమలు చేయలేదు.ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ గౌస్,సూర్య నారాయణ, ముతకాల రామయ్య,సుధాకర్,ముప్పాల తిరపతి,సుబ్బయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, ఐద్వా సంఘం మండల కార్యదర్శి గౌరవరం శ్యా మలమ్మ, పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్సార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు..

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :



మండల కేంద్రంలో గల ఎస్సార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు చిల్డ్రన్స్ డే వేడుకలు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.పాఠశాలలోని బాలబాలికలచే పలు క్రీడా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇదే కాకుండా ప్రతి ఒక్క పండుగను పాఠశాలలో ముందస్తుగా విడుదలగా జరుపుకొని విద్యార్థులలో అవగాహన కల్పించడం ఎస్ ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యొక్క ప్రత్యేకత అని ప్రిన్సిపల్ షేక్ మహబూబ్ బాషా, డైరెక్టర్ ఏ గంగిరెడ్డి అన్నారు.

# నేడు ఖాన్ సాహెబ్ పేటలో కలెక్టర్, డి ఆర్ డి ఓ మాజీ చైర్మన్ పర్యటన.

అక్షరవిజేత, మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :

మర్రిపాడు మండలం డిసిపల్లి పంచాయతీ మజరా గ్రామమైన ఖాన్ సాహెబ్ పేట లో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, డిఆర్డిఓ మాజీ చైర్మన్ , భారత రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారుడు, ఇండియన్ ఏరోనాటికల్ సొసైటీ అధ్యక్షుడు... డాక్టర్ గుండ్రా సతీష్ రెడ్డి ఈనెల 15న అనగా శుక్రవారం పర్యటించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ రెడ్డి సౌజన్యంతో కాన్సాహెబ్ పేట దర్గా వద్ద ఏర్పాటుచేసిన ఉచిత రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు హాజరై తగిన కవరేజ్ ఇవ్వాలని కోరారు.



## కౌతాళం మండలం సిపిఎం పార్టీ ప్రజా పోరు యాత్ర







**అక్షర విజేత మంత్రాలయం,**

మండలంలో అన్ని గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ ఈరోజు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి జూనియర్ అసిస్టెంట్ కు మెమోరాండం ఇవ్వడం జరిగినది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య,మండల కన్వీనర్ బి ఈరన్న సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను పక్కదోవ పెట్టించడానికి కులము, మతము,ప్రాంతాలు దేవుళ్ళ పేరుతో మభ్యపెడుతూ జనాలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని,ట్రూ ఆఫ్ చార్జీలు అమలు చేయరాదని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించాలని,ఉచిత ఇసుక అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం అయినది. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఉల్లిగయ్య, వీరేష్ ,హుసేని, ఈరన్న, చిన్న మారయ్య, రామాంజనేయులు ,దావీదు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారపురం గ్రామ నిరుపేదలకు డి పట్టాలు మంజూరు చేయాలి

**అక్షరవిజేత,పాయకరావుపేట.**






పాయకరావుపేట మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు వెలుగుల అర్జున రావు మాట్లాడుతూ... కుమారపురం రెవిన్యూలో ప్రభుత్వ బంజరు భూమి సర్వే నెంబర్ 318/2 లోని 25 ఎకరాల్లో జీడి మామిడి తోటలు పెంచుకొని జీవనోపాధి పొందుతున్న గ్రామానికి చెందిన 30 మంది నిరుపేదలకు కూటమి ప్రభుత్వం వెంటనే డి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు బందుల సుబ్బలక్ష్మి మాట్లాడుతూ... గత 30 సంవత్సరాల నుండి అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పేదలకు న్యాయం చేయడంలేదని ఆరోపించారు. ప్రభుత్వం కుమారపురంలోని పేదలకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెలుగుల అర్జునరావు, ఎపి మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు బందుల సుబ్బలక్ష్మి, ఎరిపిల్లి రమణమ్మ, వరలక్ష్మి, చినతల్లి, సత్యవతి, పి సత్తిబాబు రెడ్డి, కె చినబాబు, డి రామచంద్రారెడ్డి, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, కుమారపురం గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పోరు ధర్నా కు తరలిరండి.. కరపత్రాలను పంపిణీ చేస్తున్న సిపిఐ నాయకులు.

**అక్షరవిజేత, బద్వేల్/నెల్లూరు బ్యూరో :**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెను భారాలు మోపుతున్నాయని ధరలు హద్దు అదుపు లేకుండా పెరగడంతో సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేయాలన్న సిపిఐ పార్టీ కేంద్ర కమిటీ పిలుపుతో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలనీ విజ్ఞప్తి చేస్తూ సంద్రపల్లె, కాలనీ లలో కరపత్రాలను ప్రజలకు సిపిఐ నాయకులు పెంచలయ్య ఆధ్వర్యంలో పంపిణి కార్యక్రమం జరిగింది.ప్రజలపై నిత్యావసర సరుకుల అధిక భారాన్ని వేయడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.అందుకు గాను ప్రజలందరూ ఈ ధర్నా లో పాల్గొని కార్యక్రమం ని విజయవంతం చేయాలనీ అయన కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ నాయకులు బత్తిలి యెహోను పెట్లు చిన్నయ్య ముద్దాపు నరసయ్య,ప్రజలు పాల్గొన్నారు.

## నెగ్గిపుడి గ్రామంలో గొలుసు దుకాణం నిర్వాహకుడి పైఎక్సైజ్ దాడులు...

**అక్షరవిజేత,పెనుమంట్ర:**



పశ్చిమగోదావరి జిల్లా మద్య నిషేధ మరియు ఆబ్కారీ అధి కారిఆర్.ఎస్.కుమరేశ్వరణ్ ఆదేశాలు మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి. ప్రసాద్ రెడ్డి ఆధ్వ ర్యంలో భీమవరం ఇ ఎస్టి ఎఫ్ వారు పెనుమంట్ర మండ లం నెగ్గిపుడి గ్రామంలో జరిపిన దాడులలో గెద్దాడ సత్యనా రాయణ అనే గొలుసు దుకాణం నిర్వాహకుడిని అరెస్టు చేసి అతని వద్దనుండి 08 మద్యం సీసాలను స్వాధీనం చేసుకోవడం జరిగినది. సదరు వ్యక్తిపై తణుకు ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది మరియు కేసు దర్యాప్తులో ఉంది. ఈ దాడులలో ఉప సబ్ ఇన్స్పెక్టర్ ఎల్. రమాదేవి మరియు సిబ్బంది శ్రీనివాస రావు, సురేష్ రాజు, వై.సీ. శ్రీనివాసరావు, శ్రీకాంత్, సందీప్, గణేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

**అక్షరవిజేత, రాజవోమ్మంగి:**



ఆంధ్రప్రదేశ్ లో 104 లో ఉద్యోగులుగా 16 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆధీనంలో పని చేస్తున్న మమ్ములను వైసిపి ప్రభుత్వం అరబిందో యాజమాన్యమునకు అప్పగించిన నాలుగున్నర సంవత్స కాలంలో డ్రైవర్ మరియు డిఈఓ లుగా చాల ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని వెంటనే మా సమస్యలు పరిష్కారించాలని కోరుతు డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళీలు అర్పించి వినతి పత్రం అందజేశారు. మంగళవారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగస్తులు శ్రీనివాస్, కనరాజు, సతీష్ మాట్లాడుతు ఇతర ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల కంటే చాలా తక్కువ వేతనాలకు పని చేస్తున్నామని, ప్రతి నెల వేతనాలు సక్రమంగా చెల్లించాలి, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఇ.ఓ.లకు ఉద్యోగ భద్రత కల్పించి జీఓ నెం. ఏడు ప్రకారం వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు.

## అంగన్వాడి సెంటరు చిన్నారులతో మమేకమై ఒక గంటసేపు వారితో గడిపి తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న జిల్లా కలెక్టరు...







**-అంగన్వాడి చిన్నారులను స్వంత బిడ్డలుగా చూసుకుని విద్యాబుద్ధులు నేర్పించాలి...**

**-చిన్నారులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పిస్తే వారి భవిష్యత్తు బంగారు బాటవుతుంది...**

**-జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి...**

**అక్షరవిజేత,భీమవరం:**

గురువారం గునుపూడి ఇంది రా గాంధీ పురపాలక సంఘం ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో – గుల్లంక వారి వీధి, వసంతాల వారి వీధి, గురువు పేటలకు సంబంధించిన అంగన్వాడి సెంటరును జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్నారులతో చిన్నారిగా కలిసిపోయి వారితో ఎన్నో ముచ్చట్లతో చాలా సం తోషంగా గడిపారు. అంగ న్వాడి సెంటరులో ఉన్న చిన్నారులకు కొన్ని ప్రశ్నలు వేసి జిల్లా కలెక్టరు సమాధానం రాబట్టారు. నేర్చుకున్న పాఠాలు, ఆటలు, పాటలు చిన్నారులు చెప్పిన వాటికి జిల్లా కలెక్టరు ముగ్దుల య్యారు. సెంటర్లకు ఎంతమంది చిన్నారులు వస్తున్నారు, ఈరోజు ఎంత మంది హాజరయ్యారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అంగన్వాడి సెంటరులో ప్రభుత్వ మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని, వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తే వారి భవిష్యత్తు బంగారు బాట అవుతుందని తెలిపారు. అంగన్వాడి సెంటరులో ఉపాధ్యాయులు, సిబ్బంది చిన్నారులను స్వంత బిడ్డలుగా చూసుకుని విద్యాబుద్ధులు నేర్పించాలని అన్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా చెప్పుకోలేని వయసు అని మనమే గ్రహించి చూడవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. అంగన్వాడి సెంటరు నుండి ఒక్క ఫిర్యాదు రాకూడదని, చిన్నారులు తల్లిదండ్రులు మెచ్చుకునే రీతిలో అంగన్వాడి సెంటర్లను తీర్చిదిద్దాలన్నారు. మీ పరిధిలో గడపగడపకు వెళ్ళి చిన్నారులు ఉంటే అంగన్వాడి సెంటరులో చేర్పించాలని, అవసరమైతే తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మీ పరిధిలో బాలింతలు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అవసరమయిన మందులను క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. మాతా శిశు మరణాలను జీరో శాతం చేయటమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాతా రాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, సిడిపివో టి.కె.వి.లక్ష్మీకాంతం, అంగన్వాడి సెంటర్లు ఉపాధ్యాయులు యం.శాంత కుమారి, పి.నీలిమ, పి.రాహేల్, అంగన్వాడి సెంటర్లు చిన్నారులు, వారి కుటుంబ సభ్యులు, ఐసిడియ స్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో బాలల దినోత్సవం








**అక్షర విజేత, దేవరపల్లి**

యర్నగూడెం: బాలల దినోత్సవ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ బరోడా యర్నగూడెం శాఖ వారు జడ్పీ ఉన్నత పాఠశాల మరియు సెయింట్ జోసెఫ్ విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ తదితర పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు బ్యాంక్ సీనియర్ మేనేజర్ గుడివాడ సురేంద్ర కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత శిఖరాలు సాధించాలంటే కృషి పట్టుదల కావాలని మహనీయుల ఆదర్శాలను వారి వివేకపథ సంపత్తి సంగ్రహించి పయనించాలని ఉన్నత స్థితి అంటే వివేక జీవనమని రాబోవు తరాలకు మార్గదర్శకమని సురేంద్ర విద్యార్థులకు సూచించారు బ్యాంక్ ఆఫ్ బరోడా సంస్థ సమాజం కోసం సామాజిక స్పృహతో చేస్తున్న కార్యక్రమాలను జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రరావు జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాధర్ సజీ థోమస్ తదితరులు కొనియాడారు

### భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు

## కృషి చేయాలి : ప్రిన్సిపాల్ ఎల్.అమల కుమారి

**అక్షర విజేత జీలుగుమిల్లి.**

నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రిన్సిపాల్ ఎల్.అమల కుమారి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గురువారం సెయింట్ పీటర్ అండ్ పాల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమంలో విచారణ సహాయ గురువులు పి. హృదయ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ ఎల్.అమల కుమారి మాట్లాడుతూ పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు. పిల్లలందరికీ సమాన విద్య అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అని పేర్కొంటూ, పిల్లలు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. తెలుగు ఉపాధ్యాయులు కొప్పుల వెంకన్న మాట్లాడుతూ..చదువు అంటే కేవలం పుస్తకాలు చదవడమే కాదని, ఆటలు, పాటలు, చిత్ర లేఖనం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యలో భాగమేనని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండి పుస్తకానికి దగ్గర అవ్వాలని కోరారు.వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జాలా యేసురత్నం, పీఈటి మాస్టర్ పి. దుర్గారావు, పి.రమేష్, సిహెచ్ మంగరాజు, బి రామకృష్ణ, పి.సుకన్య, ఎన్. నవ్య, ఏ. దివ్య, కే.హేమలత, సిస్టర్ అశ్విత, సిస్టర్ ప్రేమలత, సిస్టర్ ఫాతిమా, కె అమాని, జి.భూలక్ష్మి, కే సునీత, బి.శిరీష, కే శిరీష రాణి, పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



